News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :257 | ఖమ్మం | మంగళవారం, అక్టోబర్ 20, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## కాంగ్రెస్ కండువా కప్పుకుంటేనే
# ఇందిరమ్మ ఇళ్లా?

- ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాలు - రాజకీయ వివక్ష
- ఇందిరమ్మ ఇళ్ల అక్రమాలు పై 22న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ప్రతిపక్షాల భారీ ధర్నా
- ఐదు వామపక్ష, బీఆర్ఎస్ పార్టీల ఐక్య పోరుకు నిర్ణయం
- గ్రామసభలను, సర్పంచ్‌లను పక్కనపెట్టి కాంగ్రెస్ నేతల ఏకపక్ష నిర్ణయాలు
- రాజ్యాంగబద్ధమైన పంచాయతీరాజ్ సూత్రాల కూనీ
- పేదలను భయభ్రాంతులకు గురిచేస్తే న్యాయపోరాటం తప్పదు
- లాటరీ పద్ధతి లేదా పారదర్శక గ్రామసభల ద్వారానే ఇళ్ల ఎంపిక చేపట్టాలి
- ఐదు వామపక్ష పార్టీల ఐక్య పోరు



**సి కె న్యూస్ ప్రతినిది ఖమ్మం :** ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో జరుగుతున్న అక్రమాలు, తీవ్ర రాజకీయ వివక్షను నిరసిస్తూ, అర్హులైన పేదలకు న్యాయం జరిగే వరకు పోరాడేందుకు ఐదు వామపక్ష పార్టీలు ఐక్యమయ్యాయి. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల ఏకపక్ష వైఖరి, కుటిల రాజకీయాన్ని ప్రజల్లో ఎండగట్టేందుకు భారీ ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టాయి. ఇందులో భాగంగా ఈ నెల 22న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నాకు సన్నాహాలు చేస్తున్నాయి. ఈ ఆందోళన కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా ఉన్న సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, వామపక్ష పార్టీల శ్రేణులు, ఇళ్లు రాని అర్హులైన పేదలను వేలాదిగా సమీకరించేందుకు నాయకులు సమాయత్తమవుతున్నారు.

వివరాలు 2లో..



## భూ వివాదాల
## శాశ్వత పరిష్కారమే
# ప్రభుత్వ లక్ష్యం

- తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణంతోపాటు సేవల్లో పారదర్శకతకు పెద్దపీట
- దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు రీ - సర్వేతో పరిష్కారం
- సాగుదారులను గుర్తించి చట్టబద్ధమైన భూ హక్కుల కల్పన చేస్తున్నాం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్

రాష్ట్రంలో భూ వివాదాల శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో భూ భారతి, రెవెన్యూ శాఖ అధికారులతో

వివరాలు 2లో..






# కాంగ్రెస్ కండువా కప్పుకుంటేనే ఇందిరమ్మ ఇళ్లా?....

- మొదటి పేజి తరువాయి

?ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో దారుణమైన అక్రమాలు, తీవ్రమైన రాజకీయ వివక్ష జరుగుతున్నాయని, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి పేదవానికి ఇళ్లు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సీ వై పుల్లయ్య, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బండారి ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో జరుగుతున్న అవకతవకలు, జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల ఏకపక్ష వైఖరికి నిరసనగా ఈ నెల 22న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ ధర్నాలో సర్పంచ్‌లు, వార్డ్ సభ్యులు, పేదలు, ప్రజలు వేలాదిగా పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వ దమన, దుర్మార్గ వైఖరిని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మంలోని సుందరయ్య భవన్‌లో సీపీఐ(ఎం), సీపీఐ, బీఆర్ఎస్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా

?సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చేముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఎద్దేవా చేశారు. ఉచిత బస్సు ప్రయాణం మినహా ఏ ఒక్క హామీని పకడ్బందీగా అమలు చేయడం లేదన్నారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి మూడున్నర వేల ఇళ్లు ఇస్తున్నామని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం కాంగ్రెస్ కండువా కప్పుకున్న వారి పత్రాలనే అధికారులు గుడ్డిగా ఆమోదిస్తున్నారని మండిపడ్డారు. అధికారికంగా పంచాయతీల పరిధిలో కమిటీలు, నిబంధనలు ఉన్నప్పటికీ, అధికారులు ఎంపీడీవోలు, హౌసింగ్ సిబ్బంది ప్రజాప్రతినిధులను పక్కనపెట్టి కాంగ్రెస్ నేతలు ఇచ్చిన జాబితాలనే ఫైనల్ చేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచిన సర్పంచ్‌లను అగౌరవపరుస్తూ వాళ్లు తీర్మానం చేసి ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల లిస్టులను బుట్టదాఖలా చేస్తున్నారని ధ్వజమెత్తారు.

?అర్హులైన వామపక్ష, బీఆర్ఎస్ పార్టీల పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, రాజకీయ ప్రయోజనాల కోసం సంక్షేమ పథకాలను ఆయుధంగా మార్చుకోవడం దుర్మార్గమని నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ప్రజల డబ్బుతో చేపట్టిన సంక్షేమ పథకాలు అమలు లో రాజకీయ వివక్ష సరైంది కాదన్నారు. చేప కోసం ఎర వేసినట్లు కాంగ్రెస్ కండువా కప్పుకుంటేనే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. క్యాంప్ కార్యాలయాల్లో కూర్చుని, లిస్టులను ఫైనల్ చేస్తుండడంతో అధికారులు ఉత్సవ విగ్రహాల్లా మారిపోయారని అన్నారు. ఈ చర్యలను సీపీఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు. ఈ వివక్షతకు వ్యతిరేకంగా ప్రజలందర్నీ సమీకరించి, పెద్ద




ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని, మరోవైపు న్యాయపోరాటం కూడా చేసి, పేదలకు మరింత అండగా నిలబడి, న్యాయం జరిగేంత వరకు అన్ని వామపక్ష, బీఆర్ఎస్ పార్టీలతో కలిసి ఐక్య ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. 22న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ చైర్మన్‌గా ఉన్న ఇందిరమ్మ కమిటీ నిర్ణయాలను అమలు చేయాలని, కాంగ్రెసేతర వామపక్ష, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన అర్హులైన పేదలందరికీ రాజకీయాలతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, నిబంధనలు అమలు చేయాలని, గత ప్రభుత్వంలో మాదిరిగా లాటరీ పద్ధతిలో పక్షపాతం లేకుండా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ 22న పెద్ద ఎత్తున ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగుతున్నామని, విజయవంతం చేయాలని వామపక్ష, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

?సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియలో రాజ్యాంగబద్ధమైన గ్రామసభల ప్రాధాన్యతను ప్రభుత్వం పూర్తిగా తుంగలో తొక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 73, 74 రాజ్యాంగ సవరణల ప్రకారం పంచాయతీరాజ్ చట్టం అనుసరించి గ్రామసభలే లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉండగా, చట్టబద్ధత లేని ఇందిరమ్మ కమిటీల పేరిట కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో పార్టీలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాయని, కానీ నేడు వేరే పార్టీలో ఉంటే ఇల్లు ఇవ్వబోమని బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గతంలో ఇళ్లు మంజూరై బేస్‌మట్టు నిర్మించుకున్న పేదలకు కూడా ప్రస్తుత ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా వేధిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ, ఇందిరమ్మ కమిటీల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ సూత్రాలను నిలువునా కూనీ చేస్తోందని ధ్వజమెత్తారు. గ్రామ పంచాయతీలకు పార్లమెంటుతో సమానమైన ప్రాధాన్యత ఉందని, కానీ ఈ ప్రభుత్వం సర్పంచ్‌లను, వార్డు మెంబర్లను కనీసం లెక్కచేయకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మూడు రంగుల జెండా కప్పుకుంటేనే ఇళ్ల బిల్లులు ఇస్తామని పేదలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి పేదవానికి ఎలాంటి వివక్ష లేకుండా పథకాలు ఇచ్చామని గుర్తుచేశారు. ఈ అక్రమాలపై ప్రజాక్షేత్రంలోనే కాకుండా న్యాయపోరాటం కూడా చేస్తామని, పేదల హక్కుల సాధన కోసం ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి సీవై పుల్లయ్య మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తులతో సంతోషించిన ప్రజలకు ఇందిరమ్మ కమిటీల రూపంలో నిరాశే మిగిలిందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి, లాటరీ పద్ధతి ద్వారా లేదా గ్రామసభల పారదర్శక ఎంపిక ద్వారా అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల కేటాయింపులో జరుగుతున్న రాజకీయ వివక్షకు వ్యతిరేకంగా ఈ నెల 22న నిర్వహించే ఖమ్మం కలెక్టరేట్ ధర్నాకు జిల్లాలోని సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఇళ్లు అందని అర్హులైన పేద ప్రజలందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

?ఖమ్మం లో అయిదు వామ పక్ష, బీఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ ( ఎం ) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సీవై పుల్లయ్య సీపీఎం జిల్లా నాయకులు బండి రమేష్, మాదినేని రమేష్, సీపీఐ జిల్లా నాయకులు యర్రా బాబు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బండారి ఐలయ్య, లక్ష్మీ నారాయణ, మాస్‌లైన్ నాయకులు అశోక్, శ్రీనివాస్ తదితరులతో పాటు సర్పంచ్ లు ఆవుల నర్సింహారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఎండ వెలుతురు, పౌష్టికాహారం
# ఆటపాటలే పిల్లల ఎముకలకు బలం

పిల్లల్లో ఎముకలు దృఢంగా ఎదగాలంటే తగినంత సూర్యరశ్మి, పౌష్టికాహారం, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం ఎంతో అవసరం. నేటి డిజిటల్ యుగంలో పిల్లలు మొబైల్ ఫోన్లు, ట్యాబ్లెట్లు, టీవీలతో ఎక్కువ సమయం గడుపుతూ ఆరుబయట ఆటలకు దూరమవుతున్నారని, దీనివల్ల వారి శారీరక ఎదుగుదలపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రపంచ బాలల ఎముకల ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకరమైన అలవాట్ల ప్రాధాన్యాన్ని కిమ్స్ హాస్పిటల్స్? కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డా. రోషన్ కుమార్ జైస్వాల్ వివరించారు.

### ఎముకల బలానికి విటమిన్-డి కీలకం

పిల్లల ఎముకలు, దంతాలు దృఢంగా ఉండటానికి విటమిన్-డి కీలక పాత్ర పోషిస్తుంది. శరీరం ఆహారం నుంచి కాల్షియంను గ్రహించడానికి ఇది సహాయపడుతుంది. విటమిన్-డి లోపం తీవ్రమైతే ఎముకలు బలహీనపడటం, మృదువుగా మారటం, ఎదుగుదలలో సమస్యలు తలెత్తడం వంటి పరిణామాలు చోటుచేసుకోవచ్చు. చిన్నారుల్లో రికెట్స్ అనే వ్యాధి వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది. ఎముకలు, కీళ్ల నొప్పులు, కండరాల బలహీనత, ఎదుగుదల మందగించడం, శారీరక కార్యకలాపాల్లో త్వరగా అలసిపోవడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. అయితే ఇవి ఇతర సమస్యల వల్ల కూడా రావచ్చని, వైద్యపరీక్షల ద్వారా అసలు కారణాన్ని గుర్తించాలని సూచించారు.

### ఎండలో కొంతసేపు.. మైదానంలో మరికొంతసేపు

సూర్యరశ్మి తగిలినప్పుడు చర్మంలో సహజంగా విటమిన్-డి తయారవుతుంది. అయితే చర్మం రంగు, కాలం, సూర్యరశ్మి తీవ్రత, దుస్తులు తదితర అంశాల ఆధారంగా ఇది మారుతుంది. అందువల్ల పిల్లలకు ఎంతసేపు ఎండ తగలాలనే విషయంలో ఒకే సమయ పరిమితిని అందరికీ వర్తింపజేయలేము. ఎండలో చర్మం కాలిపోయేంతసేపు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

"పిల్లలను ప్రతిరోజూ కొంతసేపు ఆరుబయట ఆడుకునేలా ప్రోత్సహించాలి. పరుగు పందాలు, సైక్లింగ్, బంతి ఆటలు, వయసుకు తగిన క్రీడల్లో పాల్గొనడం వల్ల ఎముకలు, కండరాలు బలపడటంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుంది. ఆటలు పిల్లల్లో చురుకుదనాన్నిపెంచి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తోడ్పడతాయి" – డా. రోషన్ కుమార్ జైస్వాల్, కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ సర్జన్,




కిమ్స్

### ఆహారంలోనూ పోషకాలు ఉండాలి

ఎముకల ఆరోగ్యానికి సూర్యరశ్మితో పాటు సమతుల ఆహారం కూడా అవసరం. పాలు, పెరుగు, జున్ను వంటి కాల్షియం అధికంగా ఉండే పదార్థాలను పిల్లలకు అందించాలి. గుడ్లు, కొవ్వు అధికంగా ఉండే చేపల్లో విటమిన్-డి లభిస్తుంది. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఆకుకూరలు, పప్పుధాన్యాలు, గింజలు కూడా పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడతాయి. విటమిన్-డి, కాల్షియం అదనంగా కలిపిన పాలు, ఇతర ఆహార పదార్థాలు కూడా తీసుకోవచ్చు. శాకాహారం మాత్రమే తీసుకునే పిల్లల్లో విటమిన్-డి, కాల్షియం తగిన మోతాదులో అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలి. వైద్యుల సలహా లేకుండా విటమిన్-డి మందులు లేదా సప్లిమెంట్లను అధిక మోతాదులో ఇవ్వకూడదు.

### లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు

పిల్లల్లో ఎముకలు లేదా కీళ్ల నొప్పులు ఎక్కువకాలం కొనసాగడం, కండరాల బలహీనత, తరచూ అలసిపోవడం, ఎదుగుదలలో ఆలస్యం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలి. అవసరాన్ని బట్టి వైద్యులు పరీక్షలు నిర్వహించి, విటమిన్-డి లోపం ఉందో లేదో నిర్ధారిస్తారు. ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా సమస్యలు తీవ్రం కాకుండా నివారించవచ్చు.

### తల్లిదండ్రులదే కీలక బాధ్యత

పిల్లలకు చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లు నేర్పించాలి. మొబైల్ ఫోన్లు, టీవీల ముందు గడిపే అనవసర సమయాన్ని తగ్గించి, ఆరుబయట ఆటలకు ప్రాధాన్యమివ్వాలి. పౌష్టికాహారం, తగిన నిద్ర, క్రమబద్ధమైన శారీరక శ్రమకు ప్రోత్సాహం అందించాలి. బాల్యంలోనే ఎముకలు దృఢంగా ఎదిగితే భవిష్యత్తులో మెరుగైన ఎముకలు, కండరాల ఆరోగ్యానికి పునాది పడుతుంది. "మంచి ఆహారం.. సంతోషంగా ఆటలు.. దృఢమైన ఎముకలు" అనే సందేశంతో పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

## తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్.. పొదుపు బాటలో ప్రభుత్వం!

-మొదటిపేజీ తరువాయి

అత్యవసరమైతే తప్ప ఎయిర్ కండిషనర్లను (ఏసీ) వినియోగించవద్దని, వాటిని కూడా 25 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్దే నిర్వహించాలని స్పష్టం చేశారు. సాయంత్రం 6 గంటల తర్వాత ఏసీల వినియోగాన్ని గణనీయంగా తగ్గించాలని ఆదేశించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ఆశాజనకంగా లేనప్పటికీ, వ్యవసాయ, గృహ అవసరాలకు నిరంతరాయంగా సరఫరా అందిస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు ఎలాంటి విద్యుత్ కోతలు విధించడం లేదని, పారిశ్రామిక యాజమాన్యాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అన్ని థర్మల్ పవర్ స్టేషన్లలో విద్యుత్ ఉత్పత్తిని గరిష్ఠ స్థాయికి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తే తాగునీరు, విద్యుత్ కొరతను నివారించేందుకు క్షేత్రస్థాయిలో పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సంజయ్ జాజు సూచించారు. ఈ అంశంపై త్వరలోనే అఖిలపక్ష సమావేశం, కేబినెట్ సబ్-కమిటీ భేటీ నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.

### నీటి కష్టాలు.. అక్రమ మోటార్లపై ఉక్కుపాదం

స్థానిక నీటి వనరుల నుంచి వ్యవసాయానికి అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడేస్తుండటంతో, విద్యుత్ లోడ్ పెరిగి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని ఇంధన శాఖ అధికారులు సమావేశంలో వివరించారు. మంజీరా, సింగూరు రిజర్వాయర్ల నుంచి నీటి లభ్యత లేకపోవడంతో, అక్కడి నుంచి అందాల్సిన 110 మిలియన్ గ్యాలన్ల నీటిని మిషన్ భగీరథ (60 వీ+ఐ), కృష్ణా నది వంటి ప్రత్యామ్నాయ వనరుల ద్వారా సర్దుబాటు చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో తాగునీటి అవసరాలకు తప్ప నిర్మాణాలకు, ఇతర పనులకు కొత్త బోర్ల తవ్వకానికి అనుమతులు మంజూరు చేయవద్దని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ స్పష్టం చేశారు. నగరంలో మున్సిపల్ నల్లా కనెక్షన్లకు అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడ్పతున్న వారిపై 'హైడ్రా' సహకారంతో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 1 నుంచి నిర్మాణాలకు గ్రీన్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని (ఎస్‌టీపీ వాటర్) సరఫరా చేయనున్నట్లు ప్రకటించారు. రంగారెడ్డి జిల్లాలో భూగర్భ జలాలు గణనీయంగా తగ్గుతున్నాయని, తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేస్తున్నామని మరో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తెలిపారు.

## ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్ సబ్‌కమిటీ

-మొదటిపేజీ తరువాయి

పేర్కొంది. ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ కన్వీనర్‌గా ఉంటారని వివరించింది.

### ఇవీ కేబినెట్ సబ్‌కమిటీ విధులు

ఇటీవల మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ మేరకు మంత్రివర్గ ఉపసంఘం ఎల్‌నినో పరిస్థితులు సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు ఆదేశాలు, సూచనలు ఇస్తుందని ఉత్తర్వుల్లో సర్కార్ పేర్కొంది. రానున్న రోజుల్లో సాగు, తాగునీరు, విద్యుత్, పశుగ్రాసం కొరత, రిజర్వాయర్లు, నిధుల నిర్వహణ కీలకం కానున్న తరుణంలో ఆయా శాఖల మంత్రులతో కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేశారు. ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు ప్రజలు చేయాల్సిన పనులు, కేంద్ర సహకారం వంటి అంశాలపై క్యాబినెట్ సబ్ కమిటీ చర్చిస్తుందని వివరించింది.

### ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం కార్యాచరణ

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తలెత్తిన పరిస్థితులను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనలో నిమగ్నమైంది. వర్షాభావం కారణంగా సుమారు 11.18 లక్షల ఎకరాల్లోని పంటలు చేతికందే అవకాశం లేదనే అంచనాల నేపథ్యంలో? వివిధ శాఖల పరిధిలోని పరిస్థితుల నివేదికలను సేకరించి, ప్రత్యామ్నాయ చర్యలను అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది.

### రూ.20వేల కోట్ల స్పెషల్ ప్యాకేజీ కోసం విజ్ఞప్తి

ఇటీవల జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలోనూ వర్షాభావ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో సాధారణం కన్నా 17 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లుగా అధికారులు అంచనా వేశారు. సుమారు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నట్లు కూడా సర్కారు అంచనా వేస్తోంది. కరవు మండలాల ప్రకటనతో పాటు తగినంత ఆర్థిక సాయాన్ని అందించాలని ఇప్పటికే శాసనసభలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రూ.20 వేల కోట్ల స్పెషల్ ప్యాకేజీని కేటాయించాలని కూడా కోరింది. ఎల్?నినోను ఎదుర్కొనేందుకు ఇప్పటికే అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. తాజాగా కేబినెట్ నిర్ణయం మేరకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు చేసేందుకు డిప్యూటీ సీఎం భట్టి నేతృత్వంలో సబ్?కమిటీని ఏర్పాటు చేసింది.

## భూ వివాదాల శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణంతోపాటు సేవల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. 34 నెలల్లో 12,40,366 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసినట్లు వివరించారు. భూ భారతి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత 5,68,858 పాస్ పుస్తకాలు పంపిణీ చేశామని చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు రీ - సర్వేతో పరిష్కారమని పేర్కొన్నారు. సాగుదారులను గుర్తించి చట్టబద్ధమైన భూ హక్కుల కల్పన చేస్తున్నామని అన్నారు. నారాయణ పురంలో 906 మంది రైతులకు 1,600 ఎకరాలకు పైగా భూహక్కులు కల్పించామని సోదాహరణంగా వివరించారు. సూర్యాపేట జిల్లాలోని 15 గ్రామాల్లో 2,400 మంది రైతులకు 3,450 ఎకరాలకు పట్టాలు అందించామని తెలిపారు. పాస్ పుస్తకాలతో రైతులకు బ్యాంకు రుణాలు, రైతు భరోసా సహా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో రీ-సర్వే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. భూ హక్కుల కోసం ఎదురుచూస్తున్న రైతులకు న్యాయం చేయాలని అధికారులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు




-మొదటిపేజీ తరువాయి

ఈ అంశంపై ఇప్పటికే 'వెలుగు' దినపత్రిక యాజమాన్యం, ఎడిటర్‌కు నోటీసులు పంపించినట్లు తెలిపింది. అదే ప్రచారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణతో తాజాగా ముగ్గురు కాంగ్రెస్ నేతలకు కూడా నోటీసులు జారీ చేసింది. తమ సోషల్ మీడియా ఖాతాల్లో ఈ అంశానికి సంబంధించి చేసిన పోస్టులను వెంటనే బేషరతుగా తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని నోటీసుల్లో పేర్కొంది. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేసింది. నోటీసులకు స్పందించకపోతే పరువు నష్టం సహా వర్తించే చట్టాల ప్రకారం తదుపరి న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ లీగల్ సెల్ హెచ్చరించింది.

## పేదల సంక్షేమం.. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలి: బిజెపి రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి



**సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 19 :**బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు, వలిగొండ మండలం ఆరూరు గ్రామ ప్రజలకు విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యంతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవే లక్ష్యంగా పేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ, ఆపదలో ఉన్నవారికి తన వంతు సహకారం అందించడం ఎంతో సంతృప్తినిస్తుందని తెలిపారు. గ్రామాల్లో ఆలయాల నిర్మాణానికి, పాఠశాలల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, పేదలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించే గొప్ప అవకాశాలని అన్నారు. గ్రామాల అభివృద్ధితోపాటు విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దుర్గామాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ విజయదశమి ప్రతి కుటుంబానికి కొత్త ఆశలు, విజయాలు, అభివృద్ధిని అందించాలని సీఎన్ రెడ్డి కోరుకుంటూ ప్రజలందరికీ మరోసారి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## పదేళ్ల పాలనలో గ్రామాభివృద్ధికి విశేష కృషి.. ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు: బొడ్డు పెళ్లి ఉమా కృష్ణ



**సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 19**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లింగరాజుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బొడ్డు పెల్లి ఉమా కృష్ణ మండల ప్రజలకు, గ్రామ ప్రజలకు విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పదేళ్లపాటు సర్పంచిగా పనిచేసిన సమయంలో గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతోపాటు వలిగొండ నుండి లింగరాజుపల్లి వరకు బీటీ రోడ్డు ఏర్పాటుకు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు విశేష కృషి చేశారు. ప్రభుత్వ నిధులను తీసుకొచ్చి గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తూ ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారు. దసరా పండుగ ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నింపాలని, గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని కోరుకుంటూ మరోసారి అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## విజయదశమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన గంధమల్ల నరసింహ.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 19 :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లింగరాజుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గందమళ్ళ నరసింహ మండల, గ్రామ ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ విజయదశమి పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం, విజయాలను తీసుకురావాలని గంగ మంగ నరసింహ ఆకాంక్షించారు.

# ప్రజల సంక్షేమమే లక్ష్యంగా.. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న బుచ్చిరెడ్డి.

**ప్రజలందరికీ విజయదశమి దసరా శుభాకాంక్షలు.**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్19.**వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామ సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి, వలిగొండ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ప్రజాసేవలో తనదైన గుర్తింపు పొందుతున్నారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతూ, వివిధ మార్గాల్లో నిధులు సమకూర్చి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారు. మాట ఇస్తే తప్పకుండా నిలబెట్టుకునే నిబద్ధత కలిగిన నాయకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, మండల ప్రజలకు, జిల్లా ప్రజలకు విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం నిండాలని కోరుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, సేవాభావంతో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ విజయదశమి పండుగ ప్రజలందరి జీవితాల్లో విజయాలను, కొత్త ఆశలను నింపాలని సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి ఆకాంక్షించారు.



## పాతర్లపాడు లో సద్దుల బతుకమ్మ సంబరాలు.



- సందడి వాతావరణం లో పాతర్లపాడు గ్రామం
- మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన లిసర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మి అచ్చయ్య

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**పాతర్లపాడు గ్రామశీ ఊరి నడి బొడ్డున ఉన్న బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. బతుకమ్మ సంబరాలు చివరి రోజు కావడంతో పాతర్లపాడు మహిళలు భారీగా తీరొక్క పూలతో బతుకమ్మలు తీసుకొని వచ్చి ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు.

సద్దుల బతుకమ్మ సంబరాలు మహిళలతో కలిసి పాతర్లపాడు సర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మి అచ్చయ్య గారి బతుకమ్మ ఆడి మహిళను ఉత్సాహపరిచారు.

సద్దుల బతుకమ్మ సంబరాలలో హాజరైన గ్రామ ప్రజలు, పెద్దలు, మహిళలు......అనంతరం గ్రామ మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసారు...

## 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామ శాఖ అధ్యక్షులు బోడిగే నరసింహ.

**సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 19.**వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లింగరాజుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షుడు బోడిగే నరసింహ గ్రామ ప్రజలకు విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సమన్వయానికి నిరంతరం కృషి చేస్తున్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే ద్వారా నిధులు సమకూర్చి అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడటంతో పాటు, పేదలకు తన సొంత నిధులతో సహాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారు. దుర్గామాత ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.



## చింతకాని సద్దుల బతుకమ్మ సంబరాలలో జననిరాజనం.



- తిరొక్క పూలతో సద్దుల బతుకమ్మ సంబరాలు.
- సందడి వాతావరణం లో చింతకాని గ్రామం
- మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన సర్పంచ్ కిలారు మనోహర్ బాబు.
- నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన బిలీఫ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ మేడం పూడి రమాజ్యోతి

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని గ్రామ రామాలయం సెంటర్ దగ్గరలో ఉన్న కనకదుర్గ అమ్మవారి వద్ద ఉన్న బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. బతుకమ్మ సంబరాలు చివరి రోజు కావడంతో చింతకానిలో మహిళలు భారీగా తిరొక్క పూలతో బతుకమ్మలు తీసుకొని వచ్చి ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు.

సద్దుల బతుకమ్మ సంబరాలు మహిళలతో కలిసి చింతకాని సర్పంచ్ మనోహర్ బాబు బతుకమ్మ ఆడి మహిళను ఉత్సాహపరిచారు. చింతకానిలో సందడి వాతావరణం నెలకొంది.

హాజరైన బిలీఫ్ హాస్పిటల్లి మేనేజింగ్ డైరెక్టర్ మేడంపూడి రమాజ్యోతి.

సద్దుల బతుకమ్మ సంబరాలలో హాజరైన రమా జ్యోతి చింతకానిలో కొంతమంది నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అనంతరం గ్రామ మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిలారు జగన్ మోహనరావు, ఉప సర్పంచ్ దంపతులు కోలా ఉమారాణి నాగేశ్వరావు, విగ్రహ దాత బండి రమణ, స్థలదాత వెన్నబోయిన రాజు వార్డు మెంబర్లు కిలారు బాబురావు, షేక్ రహీమ్ తుల్లా, పొనుగోటి బాబు గంధసిరి లలిత, వేముల ఆకాష్, నాయకులు బండి ప్రసాద్, మల్లెల సత్యనారాయణ, షేక్ జానీమియా, బండి వెంకటేశ్వర్లు కొలుకుల వెంకటేశ్వర్లు, కానగాని బుచ్చయ్య, పొనుగోటి ప్రసాద్, పొనుగోటి చిన్న రత్నాకర్, జక్కి వీరబాబు, గంధసిరి శ్రీను, గడ్డం వెంకటేశ్వర్లు, కూచిపూడి సతీష్, బచ్చు బాబు, చింతల సైదులు, కొడవకంటి మోహన్ రావు, మేకనబోయిన రాంబాబు, ఉమారాజు పోతురాజు గోపాల్ రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కొప్పుల వెంకట్ రెడ్డి.

**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 19 :**యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు, కొండాపురం గ్రామ సర్పంచ్ కొప్పుల వెంకట్ రెడ్డి గ్రామ, మండల, జిల్లా ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే నిధులను నిరంతరం సమకూర్చుకుంటూ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నారు.

తన ఆధ్వర్యంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారు.

ప్రజల ఆశీర్వాదాలతో కొండాపురం గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని కొప్పుల వెంకట్ రెడ్డి తెలిపారు.



## ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారికి బీఎస్పీ సూటి ప్రశ్నలు!




**అక్టోబర్ (19) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**వందల కోట్ల నిధులు మంజూరవుతున్నాయని చెబుతున్నారు.. ఆ నిధులతో చేపట్టిన పనులెక్కడ? నియోజకవర్గంలోని రోడ్లపై గుంతలు ఎందుకు అలాగే ఉన్నాయి? నారాయణఖేడ్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? కుటుంబాలను వదిలి యువత ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సిన పరిస్థితికి పరిష్కారం ఎప్పుడు?నిరుద్యోగ యువతకు స్థానికంగానే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం రూపొందించిన ప్రణాళిక ఏమిటి? మిగిలిన రెండేళ్లలో ఏం చేయబోతున్నారు?అధికారంలో దాదాపు మూడేళ్లు గడిచిన తర్వాత కూడా ప్రజలు రోడ్లు, ఉపాధి వంటి సమస్యలను ఎదుర్కొంటుంటే, మిగిలిన రెండేళ్లలో నియోజకవర్గానికి ఎలాంటి అభివృద్ధి తీసుకురాబోతున్నారో ఎమ్మెల్యే స్పష్టం చేయాలని బోర్గి భీమన్న డిమాండ్ చేశారు.

ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం మాత్రమే కాదు.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజా సమస్యలపై ప్రశ్నించడం ప్రజల హక్కు అని పేర్కొన్నారు.

ప్రకటనల్లో అభివృద్ధి కాదు.. ప్రజల జీవితాల్లో అభివృద్ధి కనిపించాలి!

యువతకు ఉపాధి కల్పించాలి.. రోడ్లను బాగు చేయాలి.. నారాయణఖేడ్ నియోజకవర్గానికి సమగ్ర అభివృద్ధి అందించాలి!

మాటల అభివృద్ధి వద్దు.. చేతల్లో అభివృద్ధి కావాలి! ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారం ఉపాధ్యక్షులు కాశయ్య ఏసన్న మొహం తదితరులు పాల్గొన్నారు

## గాయపడిన వృద్ధురాలుకు అండగా నిలిచిన పిఎసిఎస్ డైరెక్టర్ కుమార్, మానవత్వం చాటుకున్న దాత,



**అక్టోబర్ 19 (సీ కే న్యూస్) చేగుంట (నార్సింగి)**నార్సింగి మండలం భీమరావుపల్లి గ్రామానికి చెందిన కొంగాల పోచమ్మ తన ఇంట్లో ప్రమాదవశత్తు కాలు విరగడంతో, మానవత్వమే గొప్ప సేవ అని చాటుకుంటూ రెడ్డిపల్లి, (పిఏసి ఎస్) డైరెక్టర్ కుమార్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని నిరుపేద కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న విషయం తెలుసుకున్న కుమార్ వెంటనే స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. పేదరికంలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడం తన బాధ్యతగా భావించి, తన వంతు సహాయంగా నగదు అందజేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ – సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా పేదలకు సహాయం చేయాలని, కష్టంలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సేవ అని అన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కుమార్ ని గ్రామస్తులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అభినందించారు. ఆయన చేస్తున్న సామాజిక సేవలు, సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. పేద కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు ప్రవీణ్, బోయిని మల్లేశం పాల్గొన్నారు,

# ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు.

- దుర్గాదేవి నిమర్జనం ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు
- 9 సెక్టార్లుగా బందోబస్తు ప్రక్రియ.
- బందోబస్తు సిబ్బందికి సూచనలు ఇచ్చిన జిల్లా ఎస్పీ.
- 50 మంది మహిళ సిబ్బందితో బందోబస్తు, షీ టీం తో పర్యవేక్షణ.
- ఆకతాయిల వేధింపులకు, అనుకోని అపాయాల సమయంలో మహిళలు డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించవచ్చు.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్




**సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్:** సోమవారం మధ్యాహ్నం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి నిమర్జనం బందోబస్తు కార్యక్రమంలో పాల్గొనే సిబ్బందికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పలు సూచనలు చేయడం జరిగింది. మొదటగా జిల్లా ప్రజలందరికీ, పోలీసు సిబ్బందికి రేపటి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈరోజు దుర్గాదేవి నిమర్జనం ఉత్సవాలను మరియు, దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. ఈరోజు నిర్వహించే దుర్గా నవరాత్రి నిమర్జనం ఉత్సవాలలో పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని. ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల, పోలీస్ స్టేషన్లో పరిధిలో దాదాపు 85 దుర్గా దేవిల నిమజ్జన కార్యక్రమాలు జరగనున్నట్లు, దానికి జిల్లా పోలీస్ యంత్రాంగం 9 సెక్టార్లు విభజించి సిఐ స్థాయి అధికారి పర్యవేక్షణలో పటిష్టమైన బందోబస్తులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళల ఉత్సవాలలో 50 మంది మహిళా పోలీసు సిబ్బందిచే, పటిష్టమైన షీ టీం బృందం చే బందు వస్తున్న ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని పొందవచ్చును అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఏఆర్డిఎస్పి కమతం ఇంద్రవర్ధన్, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, ప్రేమ్ కుమార్, బి ప్రణయ్, రహీం పాషా, నైలు, ఆర్ ఐ లు డి వెంకటి , టి మురళి, ఎన్ చంద్రశేఖర్ ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల పక్షాన పోలీసు వ్యవస్థ ఉండాలి

- బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించి పోలీసులపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలి
- పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా 28 ప్రజా ఫిర్యాదుల స్వీకరణ
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



**సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్**
ఆదిలాబాద్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు.
ఈ సందర్భంగా మొత్తం 28 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకురాగా, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి, బాధితుల సమస్యలపై సత్వరమే దర్యాప్తు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ బాధితుల పక్షాన నిలబడుతుందని, ప్రజలకు న్యాయం అందించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని అన్నారు. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలు లేదా నేరాలకు సంబంధించిన సమాచారం ఉన్నా 8712659973 నంబర్‌కు వాట్సాప్ ద్వారా తెలియజేయవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారి జైస్వాల్ కవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత అనుగ్రహం ప్రజలందరిపై ఎల్లప్పుడు ఉండాలి

- జగన్మాత కరుణా కటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి
- దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 19 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని జై భవాని యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారిని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పూలమాలలు,కొబ్బరికాయలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగన్మాత కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నానని తెలిపారు. దుర్గామాత అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించానని అన్నారు. రాష్ట్రంలో సుభిక్షంగా వర్షాలు కురిసి,రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జంగగళ్ళ కృష్ణయ్య,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు శంకర్ రెడ్డి,గణేష్ గౌడ్,బండి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు

## దుర్గామాత విగ్రహాన్ని అందజేసిన ధనురాజ్ ముదిరాజ్



**సీకే న్యూస్ మెదక్ జిల్లా కొల్చారం అక్టోబర్ 19 :** మెదక్ జిల్లా కుల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో పోచమ్మ గుడి సమీపంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించేందుకు అప్పాజిపల్లి గ్రామానికి చెందిన కన్నెబోయిన ధనురాజ్ ముదిరాజ్ దుర్గామాత విగ్రహ దాతగా వ్యవహరించారు. దుర్గామాత విగ్రహాన్ని అందజేసి అమ్మవారి పట్ల తన భక్తిని చాటుకున్న ధనురాజ్ ముదిరాజ్‌ను గ్రామస్తులు అభినందించారు. దుర్గామాత ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు ఆయన్ను శాలువతో సన్మానించారు.

## దసరా పండగ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలు బహూకరణ

- రంగాపూర్ లో పారిశుద్ధ్య కార్మికులకు నూతన బట్టల పంపిణీ
- దసరా సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో బట్టల పంపిణీ




**షాద్నగర్ నియోజకవర్గం నందిగామ సీ కే న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 19 :** నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులకు సోమవారం నూతన బట్టల పంపిణీ చేశారు. దసరా పండుగ పురస్కరించుకొని గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామంలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు పంచాయతీ కార్యాలయంలో నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ దసరా పండుగను భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బసవరాజ్ యాదవ్, సదువుల సతీష్ యాదవ్, కల్వకుల్ శేఖర్, తోట అవినాష్, (శ్వేత)ఆకుల రాఘవేందర్ , జింకల రామచంద్రి, నవపేట్ శ్రీనివాస్ గౌడ్, ముచ్చర్ల శ్రీరాములు, (కళావతి) రామస్వామి చంద్రశేఖర్ గ్రామ పెద్దలు గోవు రవి కుమార్ యాదవ్, నవపేట్ రవీందర్ గౌడ్, జింకల జంగయ్య యాదవ్, సెక్రటరీ వెంకటేష్, కారోబార్ సురేష్, తోట అశోక్, తోట హరీష్, ప్రవీణ్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## శరనవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొ న్న మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



జై భవాని సేవా సమితి ఆధ్వర్యంలో దసరా వేడుకలు: అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 19:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల కేంద్రమైన కొత్తూరు మున్సిపాలిటీలో జై భవాని సేవా సమితి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా వారు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. నియోజకవర్గ, మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై నిరంతరం ఉండాలని వారు ఈ సందర్భంగా ప్రార్థించారు. ఆధ్యాత్మిక భావనతో పాటు సమాజ సేవలో ముందుంటున్న జై భవాని సేవా సమితి సభ్యుల కృషిని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రముఖులు గోవింద్ రెడ్డి, జంగగల్ల కృష్ణయ్య, గణేష్ గౌడ్, సుదర్శన చారి, శ్రీనివాస్ చారి, సాయి చారి, బండి సాయిలతో పాటు జై భవాని భక్త బృందం సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ దసరా పండగకు శుభాకాంక్షలు తెలిపిన 9వ వార్డు మెంబర్



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సీకే న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 19:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం గూడూరు గ్రామ ప్రజలకు మహిళలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన తొమ్మిదో వార్డ్ మెంబర్ మీసాల సప్న సదానందం విజయదశమి అనేది హిందువుల అత్యంత వైభవంగా జరుపుకునే దసరా పండగ అని మీసాల స్వప్న సదానందం కొనియాడారు ఈ ఆశ్వీజ శుద్ధ పాడ్యామీ నుండి నవమి వరకు తొమ్మిది రోజుల నవరాత్రుల అమ్మవారిని పూజించిన తర్వాత పదవరోజు వచ్చే పండుగను విజయదశమి లేదా దసరా అని అంటారు ఈ రోజున ఏ కొత్త పనినైనా ప్రారంభించిన మంచి ఫలితాలు కలుగుతాయని విజయశీ సిద్ధిస్తుందని ప్రగడ విశ్వాసం కలుగుతుందని చెడు ఎంత శక్తివంతమైన దైన అంతిమంగా సత్యనిదే ధర్మనిదే విజయమని ఈ పండగ మనకు గుర్తుచేస్తుంది అని గూడూర్ 9 వాడు మీసాల స్వప్న సదానందం అని కొనియాడారు

## అక్టోబర్ 21 నుంచి బ్యాంకింగ్ సేవలపై ప్రత్యేక శిబిరాలు

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి -- కలెక్టర్ ఆదర్శ్ సురభి



**సీకే న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా:** వనపర్తి: జిల్లావ్యాప్తంగా అక్టోబర్ 21 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక బ్యాంకింగ్ ప్రచార శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. జిల్లాలోని 15 మండలాల పరిధిలో 268 గ్రామ పంచాయతీలు, 5 మున్సిపాలిటీల్లో ఈ శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.
ఈ శిబిరాల్లో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు అర్హులకు నమోదు ప్రక్రియలో సహకరిస్తారు. డిజిటల్ బ్యాంకింగ్ మోసాల నివారణ, బ్యాంకు ఖాతాల పునరుద్ధరణ, కిసాన్ క్రెడిట్ కార్డు సేవలు, క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లపై కూడా వివరించనున్నారు.
ప్రజలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకుని బ్యాంకింగ్ సేవలు, కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలపై అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## నాగులవంచలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

- నవరాత్రుల పురస్కరించుకొని భక్తులకు అన్నప్రసాద వితరణ
- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ నారగాని రాంబాయి, ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు.
- అన్నదాతలు వంకాయలపాటి సత్యనారాయణ, వంకాయలపాటి రేణుక ఆధ్వర్యంలో అన్నదానం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల పరిధిలోని నాగులవంచ కనకదుర్గా నగర్ నక్కలబండ వద్ద దేవీ నవరాత్రుల పురస్కరించుకొని మహా అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నిమత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి, అన్నదాతలు వంకాయలపాటి సత్యనారాయణ, వంకాయలపాటి రేణుక సంయుక్తంగా ప్రారంభించారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవారి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. భక్తి, సేవాభావంతో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. అన్నదానం మహాదానమనే స్ఫూర్తితో భక్తులకు అన్నప్రసాదం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అన్నదాతలు వంకాయలపాటి సత్యనారాయణ, వంకాయలపాటి రేణుకలను పలువురు అభినందించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భవానీ భక్తులు, అమ్మవారి భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా ఐడిఓసి సమావేశం

- ప్రజావాణి' కార్యక్రమం లో 23 దరఖాస్తుల స్వీకరణ



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:** మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లా సమీకృత కలెక్టరేట్ (×ఙూజ) సమావేశ మందిరంలో సోమవారం 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ×ూూ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్ రెడ్డి, మరియు జిల్లా రెవెన్యూ అధికారి (ఙ=ూ) మాలతి హాజరై అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు.
ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై బాధితులు, అర్జీదారుల నుంచి మొత్తం 23 దరఖాస్తులు నమోదయ్యాయి.
అందిన వినతులపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి,ఆచరణాత్మకమైన చర్యలు తీసుకొని త్వరతగతిన సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అధికారులను ఆదేశించారు. బాధితులు సమర్పించిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా నిర్ణీత వ్యవధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ పరిపాలనా సిబ్బంది మరియు అర్జీదారులు పాల్గొన్నారు.

# పి ఎ సి ఎస్ సహకార సంఘం నుండి ప్రమాద బీమా చెక్కులు పంపిణీ.






**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ది. 19/10/26 నా పి.ఎ.సి.యస్ నాగులవంచ సహకార సంఘ సభ్యులైన శ్రీ కంభం నాగేశ్వరావు మరియు తోటకూరి జగన్ ప్రమాదవశాత్తు మరణించినారు వారికి సహకార సంఘం నుండి వచ్చిన ప్రమాద బీమా ఒక్కొక్కరికి వారి వారసులైన కంభం నాగేశ్వరరావు గారి భార్య సరోజిని కి రూ. 100000/–తోటకూరి జగన తండ్రిగారైన సత్యనారాయణ కి రూ100000/– లు చెక్కులను సంఘ అధ్యక్షులు శ్రీ నల్లమోతు శేషగిరిరావు డి.సి.సి.బి చింతకాని బ్రాంచ్ మేనేజర్ రేటా సంఘ ఉపాధ్యక్షులు పాలకుర్తి వెంకటేశ్వర్లు గారు సంఘ కార్యవర్గ సభ్యులు ఆళ్ల శ్రీనివాసరావు వంకాయలపాటి లచ్చయ్య సామినేని అప్పారావు శ్రీమతి మద్దినేని పరిమిత నాగేశ్వరరావు బుర్ర లక్ష్మీనారాయణ యల్లంపల్లి నాగేశ్వరరావు గారు వల్లం కొండ ముత్తయ్య సంఘ కార్యదర్శి యాలముడి శ్రీనివాసరావు గారు సంఘ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న మాజీ జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 19**
వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల మాజీ జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి మండల, గ్రామ ప్రజలకు విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తన సొంత నిధులను సైతం ఖర్చు చేస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తిగా ఆమె గుర్తింపు పొందారు. పేద ప్రజలకు ఆపద సమయంలో అండగా నిలుస్తూ, తనకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించడం ఆమె ప్రత్యేకత.

గ్రామాల్లో బడి నిర్మాణాలు, ఆలయాల నిర్మాణాలకు విరాళాలు అందిస్తూ, దాతల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడుతున్నారు.

నిస్వార్థ సేవాభావం, నిబద్ధత, నమ్మకంతో ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో, మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిధులు సమకూర్చి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. మండల అభివృద్ధితో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం అందిస్తున్నారు. ప్రజలు తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలకు, సహకారానికి ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

దుర్గామాత ఆశీస్సులతో మండల, గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ప్రతి ఇంటా విజయాలు వెల్లివిరియాలని వాకిటి పద్మా అనంతరెడ్డి ఆకాంక్షించారు.

# షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సద్దుల బతుకమ్మ**

**ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 19** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,ప్రజలందరికీ,శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ,ఆడపడుచులు తొమ్మిది రోజులపాటు ప్రకృతిలో లభించే వివిధ రకాల రంగురంగుల,పూలతో,బతుకమ్మలను పేర్చి, గౌరమ్మను భక్తిశ్రద్ధలతో పూజిస్తూ ఆటపాటలతో జరుపుకునే ఈ పండుగ రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, ప్రకృతి ఆరాధనకు, మహిళల ఐక్యతకు, ఆడపడుచుల ఆత్మగౌరవానికి నిదర్శనమని తెలిపారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ సద్దుల బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా సంతోషాలను నింపాలని, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు, సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనం ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేలా బతుకమ్మ పండుగను అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కోరారు.



# పారిశుధ్య కార్మికులకు దసరా కానుకలు పంపిణీ

**పటాన్చెరు(ముత్తంగి), అక్టోబర్ 19(సీ కే న్యూస్):**దసరా పండుగను పురస్కరించుకుని ముత్తంగి డివిజన్‌లోని పారిశుధ్య కార్మికులకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు శాపురం నర్సింహారెడ్డి చీరలు, గొడుగులు,నగదును పంపిణీ చేశారు. పండుగ వేళ కార్మికులకు అండగా నిలుస్తూ వారికి దసరా కానుకలు అందజేశారు.
ఈ సందర్భంగా శాపురం నర్సింహారెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. సమాజంలో పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో విలువైనవని పేర్కొంటూ, వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



# దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన గూడూర్ సర్పంచ్



**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సద్దుల బతుకమ్మ**

**ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన గూడూరు సర్పంచ్ దయానంద్ గుప్తా**

**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి**

**అక్టోబర్ 19:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని గూడూరు గ్రామ ,ప్రజలందరికీ అదేవిధంగా మహిళలకు దసరా పండుగ శుభాకాంక్షలు,తెలిపారు.తెలంగాణ,ఆడపడుచులు తొమ్మిది రోజులపాటు ప్రకృతిలో లభించే వివిధ,రకాల,రంగురంగుల,పూలతో,బతుకమ్మలను పేర్చి, గౌరమ్మను భక్తిశ్రద్ధలతో పూజిస్తూ ఆటపాటలతో జరుపుకునే ఈ పండుగ రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద,గుప్త,పేర్కొన్నారు.బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, ప్రకృతి ఆరాధనకు, మహిళల ఐక్యతకు, ఆడపడుచుల ఆత్మగౌరవానికి నిదర్శనమని తెలిపారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ సద్దుల బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా సంతోషాలను నింపాలని, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు, సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనం ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేలా బతుకమ్మ పండుగను అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఉప్పల దయానంద్ గుప్తా కోరారు.

# వేర్వేరు చోరీ కేసుల్లో నిందితులు అరెస్ట్ -- రిమాండ్




**ట్రాన్స్‌ఫార్మర్ సామాగ్రి చోరీ కేసులో ఒకరు, ఇంటి దొంగతనం కేసులో ఇద్దరు అరెస్ట్**

**దొంగతనం కేసులో 100% రికవరీ**

**ఉట్నూర్ ఎస్సై జి. విజయ్**

**సికె.న్యూస్. ప్రతినిధి..ఆదిలాబాద్ :**ఉట్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన వేర్వేరు చోరీ కేసుల్లో నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఉట్నూర్ ఎస్సై జి. విజయ్ తెలిపారు.

**ట్రాన్స్‌ఫార్మర్ సామాగ్రి చోరీ కేసు:**
హర్కాపూర్ గ్రామ శివారులోని వ్యవసాయ భూమిలో ఏర్పాటు చేసిన సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని రాగి కాయిల్ వైర్, సుమారు 30 లీటర్ల ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ చోరీకి గురైనట్లు బాధితుడు 10-09-2026న ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనలో సుమారు రూ.40,000 విలువైన సామాగ్రి చోరీకి గురైనట్లు పేర్కొన్నాడు. ఈ మేరకు క్రైమ్ నంబర్ 327/2026, సెక్షన్ 303(2) బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో చోరీకి గురైన సామాగ్రిని కొనుగోలు చేసినటువంటి షేక్ అఫ్రోజ్ (46) ను ఆదివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో చోరీ చేసిన నిందితులను గతంలో అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.

ఇంటి దొంగతనం కేసు:
హర్కాపూర్ గ్రామంలో నివాసం ఉంటున్న చిరివెల్ల హరి ఇంటికి తాళం వేసి కుటుంబంతో కలిసి బయటకు వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి 7.5 గ్రాముల బంగారు ఉంగరం, 5 గ్రాముల బంగారు బుట్టల జత, రూ.20,000 నగదును చోరీ చేశారు. ఈ ఘటనపై బాధితుడి తండ్రి 16-10-2026న ఫిర్యాదు చేయగా, క్రైమ్ నంబర్ 383/2026, సెక్షన్లు 331(4), 305 బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో నిందితులను కనుగొని అంధారే సిద్ధేశ్వర్ అలియాస్ సిద్ధు (29), హనుమంత నారాయణ్ జాదవ్ (22) లను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 100% దొంగతనం చేసిన సామాగ్రిని రికవరీ చేసి, ఆదివారం న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనలో సుమారు రూ.1,20,000 విలువైన ఆస్తి చోరీకి గురై, స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు.ప్రజలు తమ ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఉట్నూర్ ఎస్సై జి. విజయ్ సూచించారు.

# ప్రజాసేవే లక్ష్యం.. గ్రామాభివృద్ధే ధ్యేయం: భీమిడి లింగారెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 19.**వర్కటుపల్లి గ్రామ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు
వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కటుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమిడి లింగారెడ్డి గ్రామ, మండల, జిల్లా ప్రజలకు విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.
కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తన సొంత నిధులను సైతం ఖర్చు చేస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు.
యువతకు అండగా నిలుస్తూ, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ ప్రోత్సహిస్తున్నారు.
గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.
గ్రామంలోని పాఠశాలల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ విద్యాభివృద్ధికి తోడ్పడుతున్నారు.
ఆలయాల నిర్మాణం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు విరాళాలు అందిస్తూ దాతృత్వాన్ని చాటుకుంటున్నారు.
మాట ఇస్తే తప్పని నాయకుడిగా, నమ్మకానికి మారుపేరుగా భీమిడి లింగారెడ్డి ప్రజల మన్ననలు పొందుతున్నారు.
ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ, అవసరమైన వారికి అండగా నిలవడం ఆయన ప్రత్యేకత.
గ్రామంలో ఐక్యతను పెంపొందిస్తూ, గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నారు.
విజయదశమి పండుగ ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, విజయాలు నింపాలని, దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని భీమిడి లింగారెడ్డి ఆకాంక్షించారు.

# గ్రామ, మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మల్గా మాధవి వెంకటేష్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 19.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మల్గ మాధవి వెంకటేష్ గ్రామ ప్రజలకు, మండల ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మల్లెపల్లి గ్రామాన్ని ఎమ్మెల్యే కుంభశీ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి సమక్షంలో అభివృద్ధి చేసుకుంటామని మాట్లాడినారు.
దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.
దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని కోరుకున్నారు.
గ్రామ ప్రజల ఐక్యతతో అభివృద్ధి సాధిస్తూ, ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.
ఈ విజయదశమి పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని, ప్రతి ఒక్కరి జీవితంలో నూతన వెలుగులను నింపాలని మల్గా మాధవి వెంకటేష్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## సారు పెద్ద సారు.మోడీ గారూ.. గుజరాత్‌ను మాత్రమే కాదు, ఇతర రాష్ట్రాలను కూడా చూడండి!

- గుజరాత్‌లో కనిపించిన అభివృద్ధి.. తెలంగాణతో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ కనిపించాలి!



**సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్:** జ్యోతిర్లింగాల దర్శన యాత్రలో భాగంగా గుజరాత్ రాష్ట్రాన్ని సందర్శించిన మాకు అక్కడ కనిపించిన అభివృద్ధి, ఆధునిక మౌలిక సదుపాయాలు, రహదారులు, పట్టణాల అభివృద్ధి చూసి ఎంతో సంతోషం కలిగింది. మన భారతదేశం ఇంత అభివృద్ధి చెందుతోందా అని గర్వంగా అనిపించింది.

అయితే, భారతదేశం అంటే ఒక్క గుజరాత్ మాత్రమే కాదు కదా! ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు దేశంలోని అన్ని రాష్ట్రాల అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత కలిగి ఉన్నారు.మా జ్యోతిర్లింగాల యాత్రలో భాగంగా తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలను సందర్శించాము. ఈ నాలుగు రాష్ట్రాల్లో మా పర్యటన సందర్భంగా గమనించిన అభివృద్ధి, మౌలిక సదుపాయాల విషయంలో గుజరాత్‌లో కనిపించిన స్థాయి మిగతా రాష్ట్రాల్లోనూ కనిపించాలని మేము కోరుకుంటున్నాము.

మోడీ గారూ.. గుజరాత్ అభివృద్ధిని చూసి మేము సంతోషిస్తున్నాం. అదే అభివృద్ధి మా తెలంగాణలోనూ, దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ఎందుకు కనిపించకూడదు?

బీజేపీ నాయకులు కూడా ఈ అంశాన్ని ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లాలి. గుజరాత్‌లో అమలవుతున్న అభివృద్ధి నమూనాలోని మంచి విధానాలను ఇతర రాష్ట్రాల్లోనూ అమలు చేసేలా కృషి చేయాలి. రహదారులు, పారిశ్రామిక అభివృద్ధి, పర్యాటకం, మౌలిక సదుపాయాలు, ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనలో అన్ని రాష్ట్రాలు ముందుకు సాగాలి.మా పర్యటనలో గమనించిన అంశాల ఆధారంగా ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాము. ప్రతి రాష్ట్రానికి ప్రత్యేకమైన అవసరాలు, సవాళ్లు ఉన్నప్పటికీ, అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి ప్రాంత ప్రజలకు అందాలన్నదే మా ఆకాంక్ష.

గుజరాత్‌లా తెలంగాణ కూడా అభివృద్ధి చెందాలి.. దేశంలోని ప్రతి రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగాలి.. ఇదే మా ఆకాంక్ష!మేరుగు భోజన్న బోథ్ మండల అధ్యక్షులు,గోర్ల రాజు యాదవ్ ఆత్మ చైర్మన్,కుర్మే మహేందర్ టీపీసీసీ రాష్ట్ర ఎఫ్ సెల్ ఉపాధ్యక్షులు,అచ్యుత్ రెడ్డి బోథ్ మండల అధికార ప్రతినిధి

## తెలంగాణ సంస్కృతి బతుకమ్మ

- సద్దుల బతుకమ్మ వేడుకలు చేగుంటలో ఘనంగా
- మారుమోగిన సద్దుల బతుకమ్మ సంబరాలు
- చిన్నారుల కేరింతలతో
- సర్పంచ్ ఆధ్వర్యంలో



**(సీ కే న్యూస్) చేగుంట:** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది సద్దుల బతుకమ్మ, చేగుంట పట్టణ కేంద్రంలో సోమవారం నాడు ఘనంగా సద్దుల బతుకమ్మ నిమజ్జనానికి చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, పాలక వర్గం సభ్యులు ఘనమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ దుబ్బాక ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు,బతుకమ్మ ఘాట్ల వద్ద లైటింగ్ ఏర్పాటుతో పాటు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి వారి పోలీస్ సిబ్బందితో కలిసి ముందస్తు చర్యలు చేపట్టారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు అనురాగం ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, తెలంగాణ సంప్రదాయలు దుస్తులు ధరించి ఈ వేడుకల్లో బతుకమ్మల చుట్టూ చేరి, తెలంగాణ సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, లయబద్ధంగా అడుగులు వేస్తూ సందడి చేశారు. పూల సోయగాలతో చేగుంట మండల కేంద్రంలో పండుగ శోభను సంతరించుకుంది.మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో తెలంగాణ బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని పలువురు పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజించే ఈ పండుగ మహిళల్లో ఐక్యతను, ఆత్మీయతను పెంపొందిస్తుందని తెలిపారు. ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం ద్వారా తెలంగాణ ప్రత్యేకతను, ఆడపడుచుల సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పవచ్చని ప్రజలు తెలిపారు,

# సిబ్బంది నిజాయితీతో విధులను నిర్వర్తించాలి

- ప్రజలలో పోలీసు పట్ల నమ్మకం పెంచే విధంగా విధుల నిర్వహణ చేపట్టాలి.
- యూనిఫామ్ ప్రతిష్ట కించపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ప్రజలకు అందించిన సేవలను పై రాష్ట్రస్థాయిలో సమీక్ష
- రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు సక్రమంగా ఉండాలి.
- ఉట్నూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా పరిశీలన
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.




**సికె.న్యూస్. ప్రతినిధి.అదిలాబాద్ :** సోమవారం ఉట్నూర్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిశీలించి, పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతగా వ్యవహరించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా త్వరితగతిన సిబ్బందిని కేటాయించి పోలీసుల గౌరవం పెంచేలా విధుల నిర్వహణ చేపట్టాలని సూచించారు. ప్రజలకు అందించిన సేవలను రాష్ట్రస్థాయిలో సమీక్ష నిర్వహిస్తూ ఉండడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ స్టేషన్లో దీర్ఘకాలికంగా ఉన్న వాహనాల స్థితిగతులు, వాటి కేసుల వివరాలు తెలుసుకుని పరిశీలించారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ టెస్టు నిర్వహిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్క సిబ్బందికి జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని, విధులలో క్రమశిక్షణ నిజాయితీతో ఉంటూ జిల్లా పోలీసు కీర్తి ప్రతిష్టలను పెంచేలా విధుల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులు ఎలాంటి పెండెన్సీ లేకుండా పూర్తి చేయాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలిపారు. తదుపరి రిసెప్షన్ సెంటర్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ బాధితుల ఫిర్యాదుల పై దర్యాప్తు పూర్తి చేసి సరైన సమయంలో న్యాయం చేపట్టాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ విధానాన్ని సక్రమంగా అమలు చేస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారమైన క్షణాల వ్యవధిలో పోలీసులకు సమాచారం అందించేలా నిఘా వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. స్టేషన్ రికార్డుల నిర్వహణ, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేసేలా కృషి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి సమయాలలో గస్తీ నిర్వహిస్తూ ఆర్థిక నేరాలను అరికట్టే విధంగా విధుల నిర్వహణ చేపట్టాలన్నారు, ఆర్థిక నేరాలు జరిగిన కేసులలో దర్యాప్తు పూర్తి దొంగలను పట్టుకొని, కేసుల నందు రికవరీ చేసి బాధితులకు సరైన న్యాయం చేపట్టాలని సూచించారు. అసంఘిక కార్యకలాపాలు, గంజాయి, గుడుంబా, గాంబ్లింగ్, ఓపెన్ డ్రింకింగ్, లాంటివి జరగకుండా అరికట్టాలని సూచించారు. ప్రజలతో మంచి సత్సంబంధాలను కొనసాగిస్తూ ఉండాలని తెలిపారు. విధులను ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని తెలిపారు. పోలీస్ యూనిఫామ్ ప్రతిష్టకు భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, విధులకు ఆటంకపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బ్లూ కోర్ట్, డైల్ 100 సిబ్బంది నేరాల నియంత్రణనకు నేరస్తులను పట్టుకోవడంలో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో ప్రో యాక్టివ్ పోలీసింగ్, విజిబుల్ పోలీసింగ్ కొనసాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పి రుత్వీక్ సాయి కొట్టే ఐపిఎస్, ఉట్నూర్ సిఐ మడావి ప్రసాద్, ఉట్నూర్ ఎస్సై జి విజయ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ దుర్గామాత అమ్మవారి దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని వేదనగర్ శ్రీకృష్ణ స్వామి దేవాలయం నందు శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో సందర్భంగా ప్రతిష్టించిన మండపంలో అమ్మవారిని దర్శించుకున్న స్థానిక ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి ఆశీస్సులు పొందిన జరిగినది.

మహిళ సభ్యులు ఎమ్మెల్యే సతీమణి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఎమ్మెల్యే సతీమణి మహిళలతో కలిసి బతుకమ్మ పాటలకు నృత్యం చేశారు.

అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సతీమణి ప్రారంభించు భక్తులకు వడ్డించడం జరిగింది

ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ....

ఈ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారు. అమ్మ వారి ఆశీస్సులు తో గద్వాల నియోజకవర్గం లో సకాలంలో వర్షాలు పడిన రైతులకు పాడిపరిశ్రమ అభివృద్ధికి వ్యాపారం అభివృద్ధి చెందాలి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించండి అమ్మ వారిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగినది.

అందరికీ ముందుగానే దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన జరిగినది.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామలింగేశ్వర కాంప్లే, ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ మధుమతి, మహిళా నాయకురాలు జంబు రాధా నాయకులు కొత్త గణేష్, పట్వారి వెంకటేష్, అక్కల శ్రీనివాసులు శాంతారామ్, నాగరాజు, మహిళాలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భౌతికకాయానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల నియోజకవర్గం కేటి దొడ్డి మండలం పాతపాలెం గ్రామంలో గోవర్ధన్ యాదవ్ మృతి చెందాడు.... విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపి ధైర్యం చెప్పారు.....

వీరి వెంట,శ్రీనివాస్ గౌడ్,మార్క్ జనార్దన్, అల్లపాడు ప్రతాప్,నూర్ పాషా,వెంకటేష్ నాయుడు,తిమ్మప్ప గౌడ్,మాలిక్,రాముడు, తిమ్మప్ప, నరసింహులు, వెంకటేష్, ప్రవీణ్, కృష్ణ, మోహన్,మరియు నాయకులు తదితరులు ఉన్నారు....

## నీలేశ్వర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ....

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** గద్వాల మండలం పరిధిలోని బీరెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, నాయకులు నీలేశ్వర్ రెడ్డి మాతృమూర్తి జయమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న ఈరోజు బీరెల్లి గ్రామానికి వెళ్లి ఎమ్మెల్యే బండ్లకృష్ణ మోహన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె ఆత్మ శాంతి చేకూరని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థించడం జరిగింది.

ఎమ్మెల్యే వెంట జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, నాయకులు రాధాకృష్ణారెడ్డి, వెంకటన్న,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విజయదశమి సందర్భంగా జాతరకు ముస్తాబ్ అవుతున్న కోట మైసమ్మ తల్లి



**సికే న్యూస్ ప్రతినిధి ఇల్లందు.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.ఇల్లెందు సమీపంలోని ఉసిరికాయలపల్లి వద్ద ఉన్న శ్రీ కోట మైసమ్మ తల్లి జాతర తెలంగాణలోని ప్రసిద్ధ జాతరలలో ఒకటి. ప్రతి సంవత్సరం విజయదశమి (దసరా) పండుగను పురస్కరించుకుని ఈ జాతర వైభవంగా జరుగుతుంది.

ఇల్లెందు మండలం సింగరేణి మండలం పరిధిలోని ఉసిరికాయలపల్లిలో ఈ ఆలయం ఉంది. దసరా పండుగ సందర్భంగా ఇల్లెందు, కారేపల్లి పరిసర ప్రాంతాల నుంచే కాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లా అలాగే తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు.లి మొక్కలు - పూజలు: కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా భక్తులు కోట మైసమ్మను కొలుస్తారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకుంటారు. ఇక్కడ పెద్ద వాహనాలు, ద్విచక్ర వాహనాలకు కూడా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర సమయంలో భారీ జనం, సాంస్కృతిక కార్యక్రమాలు (జబర్దస్త్ టీమ్ ప్రదర్శనలు వంటివి) మరియు గ్రామీణ ఉత్సవ శోభతో ఇల్లెందు ప్రాంతం కళకళలాడుతుంది.

# ఇసుక దందాలో నయా ట్రెండ్...



**కాసులకు కక్కుర్తిపడి మూగజీవాలకు కష్టాలు...**

**ఎద్దుల బండ్లతో అక్రమ ఇసుక రవాణా...**

**పెబ్బేరు అక్టోబర్19 (సి కే న్యూస్)** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో అక్రమ ఇసుక దందాలో వ్యాపారులు ట్రెండ్ మార్చారు. ఒక్కపుడు అక్రమ ఇసుక రవాణాకు ట్రాక్టర్లను వాడే వారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంతో ఇసుక వ్యాపారులు ట్రెండ్ మార్చారు.ఎద్దుల బండ్లతో పెబ్బేరు మండలం రంగాపురం కృష్ణానది నుంచి ఇసుక రవాణా చేస్తుంటే, అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో, ఎద్దుల బండ్ల ద్వారా అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా సాగుతుంది.ప్రతి రోజు జోగులాంబ గద్వాల జిల్లా కొండపేట,తిమ్మాపురం,యాక్తాపూర్ గ్రామాలకు చెందిన ఎద్దుల బండ్ల ఇసుక వ్యాపారులు దాదాపు వందల సంఖ్యలో ఎద్దుల బండ్లు అక్రమ ఇసుక రవాణాకు తెరలేపుతున్నారు. కృష్ణానది నుంచి అక్రమ ఇసుక రవాణా ఆగడం లేదు. ఏకంగా తమ ఎద్దుల బండ్లను నీరు ఉన్న ప్రాంతానికి తీసుకెళ్లి ఇసుకను తోడుతున్నారు. కాసులకు కక్కుర్తిపడి మూగజీవాలను నది మధ్యలో ఉంచి ఇసుక బండిలో నింపుతున్నారు.బీచుపల్లి,కొండపేట, యాక్తాపూర్, తిమ్మాపురం,ఎర్రవల్లి ప్రాంతాల నుంచి ఇసుకను ఇలా తీసుకొచ్చి వివిధ గ్రామాల్లో బండి ఇక రూ.2, వేల నుంచి రూ.3,వేల వరకు విక్రయిస్తున్నారు.ఇసుక నుంచి తైలం తీయొచ్చో లేదో గానీ పైసలు మాత్రం మస్తు పిండొచ్చని రుజువు చేస్తున్నాయి ఎద్దుల బండ్ల మాఫియా ముఠాలు.పెబ్బేరు మండలం రంగాపురం పుష్కరఘాట్ దగ్గర హద్దు అదుపు లేకుండా నడిపే ఎద్దుల బండ్లను చూస్తే మాత్రం ఎవరికైనా ఔరా మూగ జీవాలపై ఇంతటి దారుణమా అనిపించక మానదు.

**పట్టించుకోని అధికారులు...**

ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు, ఇతర అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తుండగా రెవెన్యూ అధికారుల అనుమతితోనే ఇసుక రవాణా చేస్తున్నారని కూడా కొందరు అంటున్నారు. కలెక్టర్ ఈ వ్యవహారంపై విచారణ జరిపిస్తే రంగాపురం పుష్కరఘాట్ దగ్గర కృష్ణానదిలో జరుగుతున్న ఇసుక దందా కథ వెలుగులోకి వస్తుందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. వెంటనే కలెక్టర్ జోక్యం చేసుకొని విచారణకు ఆదేశించి అక్రమ ఇసుక వ్యవహారానికి పాల్పడుతున్న వారిపై తోడ్పడుతున్నవారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యం

**గ్రాడ్యుయేట్ ఓటర్లను కలవాలి.. పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేయాలి - పోట్ల నాగేశ్వరరావు**



**మధిర అక్టోబర్ 19(సికె న్యూస్) ప్రతినిధి :**మధిర లో రాబోయే ఉమ్మడి ఖమ్మం-నల్గొండ-వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పోట్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ ఐదు మండలాల స్థాయి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్బి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులకు ఎన్నికల కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.గ్రాడ్యుయేట్ ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి కాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూచించారు. అర్హులైన గ్రాడ్యుయేట్లు ఓటరుగా నమోదు అయ్యారా లేదా పరిశీలించాలని, నమోదు కాని వారికి నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని కోరారు. ఓటర్లతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ, వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకోవాలని తెలిపారు.

గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఎన్నికలపై అవగాహన కల్పించాలని, అన్ని అనుబంధ విభాగాలు చురుకుగా పాల్గొని యు పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపీ యాదవ్, ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపుడి బుచ్చి రామయ్య, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్నాటి రామ కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగవీటి రాజశేఖర్, షేక్ జహంగీర్, సాలిక సురేష్, పతేపరపు సంగయ్య, జాకీర్ హుస్సేన్, నకిరికంటి గోవింద్, లింగంపల్లి అప్పారావు, దూదేకుల జానీ మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లాలో పలు రైస్ మిల్లులపై ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు తనిఖీలు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**జోగులాంబ గద్వాల జిల్లాలో పలు రైస్ మిల్లులపై ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు తనిఖీలు చేపట్టారు . వడ్ల ధాన్యం నిల్వలు, ప్రభుత్వానికి అప్పగించాల్సిన వడ్లు,బియ్యం విషయంలో ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపిన అధికారులు. మిల్లుల్లో ధాన్యం నిల్వలు, రికార్డులను పరిశీలించిన అధికారులు . తనిఖీల్లో వెల్లడయ్యే వివరాలు, బాధ్యులపై తీసుకునే చర్యలపై స్పష్టత రావాల్సి ఉంది.

## వివాహ వేడుకలో పాల్గొన్న కొత్తపల్లి గురు ప్రసాద్



**మధిర అక్టోబర్ 19(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర నియోజకవర్గ ఎర్రుపాలెం మండలం రామన్నపాలెం గ్రామంలోని సోమవారం నాడు మాజీ ఉపసర్పంచ్ బొబ్బిళ్ళ పార్టీ లోకయ్య కుమారుడు తరుణ్ ఆశ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గురు పౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురు ప్రసాద్ ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా కార్యదర్శి కారుమంచి దయాకర్ ఆర్ అండ్ బి ఏ ఈ కోట ఆదినారాయణ ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షుడు వేల్పుల పవన్ కళ్యాణ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిళ్ళ పార్టీ బాబురావు, బోడ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎస్ కాలనీలో సద్దుల పూలబతుకమ్మ పండుగ సంబరాలు

**తెలంగాణ సంస్కృతి బతుకమ్మ సంబరాలు**

**ఆటపాటలతో మార్మోగిన (పీఎస్) కాలనీలో రంగురంగుల పూలతో కనువిందు చేసిన బతుకమ్మలు,**



**అక్టోబర్ 19 సీ కే న్యూస్ చేగుంట** :చేగుంట తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా, ఆడపడుచుల ఆత్మీయతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు పట్టణంలోని పీఎస్ కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు జరిగాయి. తెలంగాణ పూల పండుగగా ప్రసిద్ధి చెందిన బతుకమ్మ సంబరాలను మహిళలు సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

చేగుంట పట్టణంలోని (పిఎస్) కాలనీలోని మహిళలు రంగురంగుల ప్రకృతి పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. పూలతో అలంకరించిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, మహిళల ఆటపాటలు, బతుకమ్మ పాటలతో పీ ఎస్ కాలనీలో పండుగ సందడి నెలకొంది. మహిళలంతా ఒక్కచోట చేరి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ సంప్రదాయ పాటలు పాడి సంబరాలను అంబరాన్నంటేలా నిర్వహించారు.

**ప్రకృతిని పూజించే అపురూపమైన పూల పండుగ బతుకమ్మ!**

బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానానికి, ప్రకృతితో మమేకమైన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి పూజించడం తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేకమైన విశిష్టతను చాటుతుంది. మహిళల ఐక్యత, కుటుంబాల మధ్య ఆత్మీయత, సమాజంలో సోదరభావాన్ని పెంపొందించే ఈ పండుగ తెలంగాణ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. తరతరాలుగా వస్తున్న బతుకమ్మ సంప్రదాయాలను కాపాడుతూ, భావితరాలకు మన సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెప్పేన చేగుంట (పీఎస్) కాలనీ మహిళలు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. రంగురంగుల పూల సోయగాలు, సంప్రదాయ పాటలు, మహిళల సందడితో (పీఎస్) కాలనీ పండుగ శోభను సంతరించుకుంది,

## మధిర లో స్థానిక వస్త్ర వ్యాపారులకు గడ్డుకాలం!

- పుట్ట గొడుగుల్ల కార్పొరేటర్ (వస్త్రా.రా) లయలు...
- దసరా పండుగ వేళ కళకళలాడుతున్న కార్పొరేట్ షోరూములు..
- వెలవెలబోతున్న స్థానిక దుకాణాలు!
- రంగురంగుల ఆఫర్లు.. భారీ ప్రచారాలు.. చిన్న వ్యాపారుల బతుకులు మాత్రం భారాలు!

**మధిర అక్టోబర్ 19(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర లో పండుగ వచ్చిందంటే పేద, మధ్యతరగతి కుటుంబాలు కొత్త బట్టలు కొనుగోలు చేయాలని ఆశపడతాయి. దసరా పండుగ చిన్నచిన్న వ్యాపారులకు గిరాకీ తెచ్చిపెట్టి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలి. కానీ మారుతున్న వ్యాపార పరిస్థితులు స్థానిక వస్త్ర వ్యాపారులకు సవాలుగా మారుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.

మధిర పట్టణంలో భారీ షోరూములు, కార్పొరేట్ వస్త్ర దుకాణాలు రంగురంగుల అలంకరణలు, ఆకర్షణీయమైన ప్రకటనలు, ప్రత్యేక ఆఫర్లతో వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయి. అదే సమయంలో పెట్టుబడి పరిమితంగా ఉన్న స్థానిక వస్త్ర వ్యాపారులు అద్దెలు, విద్యుత్ బిల్లులు, సిబ్బంది జీతాలు, సరుకు కొనుగోలు ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్నారని పలువురు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భారీ పెట్టుబడుల ముందు చిన్న వ్యాపారి నిలబడగలడా?

కార్పొరేట్ సంస్థలకు ఉన్న ప్రచార బలం, భారీ సరుకు నిల్వలు, ప్రత్యేక తగ్గింపులతో స్థానిక దుకాణాలు పోటీ పడటం కష్టంగా మారుతోంది. కొన్నిచోట్ల గిరాకీ తగ్గి దుకాణాలు నిర్వహించడమే భారంగా మారుతోందనే చర్చ పట్టణ వ్యాపార వర్గాల్లో వినిపిస్తోంది.

తెలంగాణలోని స్థానిక వ్యాపారులకు అండగా నిలవాల్సిన అవసరం లేదా? పండుగల సమయంలో పెద్ద షోరూములకే ప్రాధాన్యం ఇస్తున్న వినియోగదారులు తమ ప్రాంతంలోని చిన్న వ్యాపారులను కూడా గుర్తించాల్సిన అవసరం లేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

స్థానికంగా కొనుగోలు చేయండి.. స్థానిక వ్యాపారాన్ని బతికించండి!

ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి వ్యాపారాలు చేస్తున్న వారిని లేదా వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఉపాధి పొందుతున్న కార్మికులను లక్ష్యంగా చేసుకోవడం సమస్యకు పరిష్కారం కాదు. చట్టబద్ధంగా వ్యాపారం చేసే ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఉండాలి. అయితే చిన్న వ్యాపారులకు కూడా పోటీ పడే అవకాశం కల్పించే విధానాలు, రుణ సదుపాయాలు, మార్కెటింగ్ సహాయం అవసరం.

మధిర లో స్థానిక వస్త్ర వ్యాపారాలు మూతపడే పరిస్థితి రాకుండా వ్యాపార సంఘాలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం దృష్టి సారించాలి. పండుగ ఆనందం పెద్ద వ్యాపార సంస్థలకే పరిమితం కాకుండా చిన్న దుకాణదారుల కుటుంబాల్లోనూ వెలుగులు నింపాలి.

ప్రశ్న ఒక్కటే.. దసరా పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపుతుందా? లేక చిన్న వ్యాపారుల బతుకుల్లో మరిన్ని భారాలు మిగులుస్తుందా?

## అమ్మ వారి కరుణా కటాక్షాలు అందరిపై ప్రసరించాలి- సుజాత రామనాథం





**మధిర అక్టోబర్ 19(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర అంబేద్కర్ సెంటర్ రోడ్ లోని వసుధా అపార్ట్మెంట్ లో కాంగ్రెస్ నాయకుడు కర్లపూడి వాసు నెలకొల్పిన శ్రీ దుర్గామాత అమ్మవారిని మధిర మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత రామనాథం దర్శించుకున్నారు. ఈబజారులో కర్లపూడి వాసు అమ్మవారిని నెలకొల్పి, భక్తులందరూ శరన్నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవటం సంతోషకరమని, దుర్గా అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు అందరిపై వుండాలని ఆకాంక్షించారు. అనంతరం వాసు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఛైర్మన్ సుజాత ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సామినేని రామనాథం, మిరియాల రమణగుప్తా, చెరుకూరు నాగార్జున, తెలుగుదేశం పార్టీ నాయకులు వేమూరి సునీల్, చెరుకూరి కృష్ణారావు, వ్యాపారవేత్త మందడపు శ్రీనివాసరావు, బోణాల శంకరాచారి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సంస్కృతి బతుకమ్మ

**సద్దుల బతుకమ్మ వేడుకలు చేగుంటలో ఘనంగా**

**మారుమోగిన సద్దుల బతుకమ్మ సంబరాలు**

**చిన్నారుల కేరింతలతో సర్పంచ్ ఆధ్వర్యంలో**

**(సీ కే న్యూస్) చేగుంట:**తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది సద్దుల బతుకమ్మ, చేగుంట పట్టణ కేంద్రంలో సోమవారం నాడు ఘనంగా సద్దుల బతుకమ్మ నిమజ్జనానికి చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, పాలక వర్గం సభ్యులు ఘనమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ దుబ్బాక ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు,బతుకమ్మ ఘాట్ల వద్ద లైటింగ్ ఏర్పాటుతో పాటు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి వారి పోలీస్ సిబ్బందితో కలిసి ముందస్తు చర్యలు చేపట్టారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు అనురాగం ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, తెలంగాణ సంప్రదాయలు దుస్తులు ధరించి ఈ వేడుకల్లో బతుకమ్మల చుట్టూ చేరి, తెలంగాణ సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, లయబద్ధంగా అడుగులు వేస్తూ సందడి చేశారు. పూల సోయగాలతో చేగుంట మండల కేంద్రంలో పండుగ శోభను సంతరించుకుంది.మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో తెలంగాణ బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని పలువురు పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజించే ఈ పండుగ మహిళల్లో ఐక్యతను, ఆత్మీయతను పెంపొందిస్తుందని తెలిపారు. ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం ద్వారా తెలంగాణ ప్రత్యేకతను, ఆడపడుచుల సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పవచ్చని ప్రజలు తెలిపారు,

## మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** నాగులవంచ గ్రామంలోని శ్రీ గజగిరి మరియు కోదండరామ లక్ష్మీనరసింహస్వామి. దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో నాగులవంచ సర్పంచ్ నారగాని రాంబాయి - శ్రీనివాసరావు దంపతులు పీటలపై కూర్చొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దివ్య అలంకరణను దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తి వాతావరణంతో కళకళలాడింది. భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందుతూ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలోశ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి మరియు కోదండరామ దేవాలయ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



**మధిర అక్టోబర్ 19(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర లోతెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రియ శిష్యుడు, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి, మధిర డెవలప్మెంట్ కమిటీ సభ్యులు మిరియాల వెంకటరమణ గుప్తా గారు -- లావణ్య కు హృదయపూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు.ప్రేమానురాగాలకు, పరస్పర నమ్మకానికి ప్రతీకగా మీ దాంపత్య జీవితం ఎల్లప్పుడూ ఆనందంగా సాగాలని, మీ జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. మీ అనుబంధం ఇలాగే కలకాలం వర్ధిల్లుతూ, నిండు నూరేళ్లు ఆనందంగా కలిసి జీవించాలని ఆకాంక్షిస్తున్నాము.

మిరియాల వెంకటరమణ గుప్తా గారు -- లావణ్య గార్లకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు ,

# చిట్టోజిపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ - విజేతగా టీమ్ చిట్టోజిపల్లి,



**అక్టోబర్ 19 (సీ కే న్యూస్) చేగుంట :**మెదక్ జిల్లా చేగుంట మండలం చిట్టోజిపల్లి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ లో పలు జట్లు పాల్గొని తమ ప్రతిభను చాటాయి.ఫైనల్ మ్యాచ్ లో విజేతగా నిలిచింది చిటోజిపల్లి జట్టు, మొదటి బహుమతిగా రూ.10,000 నగదు, ట్రోఫీ, మెడల్స్ అందజేశారు. రెండో బహుమతిగా రామఈపల్లి, రూ.6,000 నగదు రన్నర్ జట్టుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజేతలను అభినందించారు.

# మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్ శ్రీ మిక్కిలినేని మను చౌదరి, ఐఏఎస్




**సికే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**విజయదశమి (దసరా) పండగ సందర్భంగా మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ శ్రీ మిక్కిలినేని మను చౌదరి, ఐఏఎస్ హృదయపూర్వక విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ ప్రతీ ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులను,సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. దుర్గామాత ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో విలసిల్లాలని, ప్రజలందరూ ఈ పండుగను శాంతియుతవాతావరణంలో, ఆనందోత్సాహాల మధ్య మరియు సోదరభావంతో జరుపుకోవాలని, ప్రతి అడుగు విజయవంతం కావాలని కోరుకున్నారు.

## పేదల సేవే లక్ష్యంగా ఎలిమినేటి జంగారెడ్డి సేవలు

మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 19.**వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని పైల్వాపురం గ్రామానికి చెందిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి మండల ప్రజలకు విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గత పది సంవత్సరాలుగా మానవ సేవే లక్ష్యంగా ఆయన పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని 37 గ్రామాల్లో పేద కుటుంబాలకు తనవంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ అండగా నిలుస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పేద కుటుంబాలను గుర్తించి వారికి సహాయం చేస్తున్నారు. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రి ఖర్చులు భరించలేని కొన్ని కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. పేద ప్రజలకు కష్టకాలంలో అండగా నిలవడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా పేద కుటుంబాలకు కొంతైనా ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో నిరంతరం కృషి చేస్తున్నారు. దసరా పండుగ సందర్భంగా ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, విజయాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. భగవంతుడి ఆశీస్సులతో మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు. రాబోయే రోజుల్లోనూ పేదలకు, ఆపదలో ఉన్న కుటుంబాలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి తెలిపారు.

# జూరాల నీళ్లు రాక.. విద్యుత్ కోతలతో ఎండుతున్న పంటలు!







- **పెట్టుబడులు పెట్టి నష్టపోయిన రైతులు..**
- **ప్రతి ఎకరాకు నష్టపరిహారం చెల్లించాలి**
- **మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి డిమాండ్**

**సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి:**–రెండు రోజుల్లో నీళ్ల ఇవ్వకపోతే రామన్‌పాడు వద్ద రైతులతో కలిసి ధర్నా, దిగ్బంధం చేస్తామని హెచ్చరిక చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు జూరాల ఆయకట్టు కింద సాగు చేస్తున్న రైతులకు సాగునీరు అందక, మరోవైపు విద్యుత్ కోతలు, లోఓల్టేజీ సమస్యలతో పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు సాగు చేసి, వేలాది రూపాయలు పెట్టుబడిగా పెట్టినా చివరకు పంటలు కళ్లముందే ఎండిపోతుండటంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. కొల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సోమవారం చిన్నంబావి మండలంలోని లక్ష్మీపల్లి, చిన్నంబావి, పెద్దదగడ గ్రామాల పరిసరాల్లో రైతుల పొలాలలో పర్యటించి ఎండిపోయిన పంటలను పరిశీలించారు. మినుము, మొక్కజొన్న, మిరప, ఉల్లి తదితర పంటలు సాగు చేస్తున్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాగునీరు అందక, విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆయన ఎదుట తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

**రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని.. లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టా!**

పెద్దదగడ గ్రామానికి చెందిన రైతు జంపుల బోరింగ్ రంగయ్య రెండు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని మినుము పంట సాగు చేశారు. పంట సాగు కోసం దాదాపు రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. జూరాల నీటిపై ఆశలు పెట్టుకుని పంట వేసుకున్నా, కొంతకాలం మాత్రమే నీరు అందిందని, ఆ తర్వాత నీరు రాకపోవడంతో పంట ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. కష్టపడి అప్పులు చేసి పెట్టుబడి పెట్టానని, ఇప్పుడు పంట చేతికి వచ్చే పరిస్థితి లేకపోవడంతో ఎలా బతకాలో అర్థం కావడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. రైతు పరిస్థితిని చూసి చలించిపోయిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆయనను ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని, రైతులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని భరోసా ఇచ్చారు. పలువురు రైతులు కూడా తమ పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయామని ఆయనకు వివరించారు.

**నెల రోజులకే సాగునీరు బంద్.. రైతుల ఆశలు ఆవిరి!**

జూరాల ఆయకట్టు కింద ఆరుతడి పంటలు సాగు చేసుకోవచ్చని, అవసరమైన సమయంలో నీరు అందుతుందని రైతులు ఆశించారు. అయితే సుమారు నెల రోజులపాటు మాత్రమే నీరు అందిన తర్వాత సరఫరా నిలిచిపోవడంతో పంటలకు నీరందక ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లోఓల్టేజీ సమస్యలు రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. బోరు మోటార్లు సైతం దెబ్బతింటున్నాయని, రాత్రింబవళ్లు పొలాల వద్దే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. పంటలు చివరి దశలో ఉన్న సమయంలో నీరు, విద్యుత్ అందకపోతే ఇప్పటికే పెట్టిన పెట్టుబడులు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**రైతులకు నీళ్లు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు పట్టించుకోరా?**

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. వీపనగండ్ల, చిన్నంబావి, పెంట్లవెల్లి మండలాల్లో జూరాల ఆయకట్టు కింద ఉన్న రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఆరుతడి పంటలకు నీరు ఇస్తామని చెప్పి, రైతులకు ఆశలు కల్పించి పంటలు సాగు చేయించిన తర్వాత నీరు అందించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు."రైతులకు నీరు ఇవ్వలేని పరిస్థితి ఉంటే ముందుగానే స్పష్టంగా చెప్పాలి. రైతులు పంటలు సాగు చేసుకోవాలా, పొలాలను బీడుగా వదిలేయాలా అనేది నిర్ణయించుకునేవారు. నీళ్లు ఇస్తామని చెప్పి పంటలు వేయించిన తర్వాత రైతులను నట్టేట ముంచడం అన్యాయం" అని ఆయన మండిపడ్డారు.గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా కరపత్రాలు పంపిణీ చేయించి, వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా కూడా పంటల సాగుపై సమాచారం ఇచ్చినప్పుడు, రైతులకు అవసరమైన నీటిని అందించే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు.

**విద్యుత్ కోతలతో మోటార్లు దెబ్బతింటున్నాయి**

విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు, లోఓల్టేజీ సమస్యల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే అన్నారు. బోరు మోటార్లు సక్రమంగా పనిచేయకపోవడంతో నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించామని, ప్రస్తుతం కనీసం ఆరు గంటలపాటు కూడా సక్రమంగా విద్యుత్ అందని పరిస్థితి నెలకొందని విమర్శించారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితిలో రైతులు రాత్రిపూట కుటుంబాలను వదిలి పొలాల వద్ద వేచి ఉండాల్సి వస్తోందన్నారు.రైతులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించాలని, పంటలు కీలక దశలో ఉన్నందున 24 గంటల విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.

**రెండు రోజుల్లో నీళ్లు ఇవ్వాలి.. లేదంటే రామన్‌పాడు వద్ద రైతులతో కలిసి దిగ్బంధం చేస్తాం**

సాగునీటి సమస్యపై సంబంధిత చీఫ్ ఇంజినీర్‌తో మాట్లాడగా, రెండు రోజుల్లో నీరు అందిస్తామని అధికారులు తెలిపినట్లు బీరం హర్షవర్ధన్ రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే చాలామంది రైతులు నష్టపోయారని, కనీసం ఇప్పటికైనా నీరు అందించి మిగిలిన పంటలనైనా కాపాడాలని కోరారు.రెండు రోజుల్లో రైతులకు సాగునీరు అందించకపోతే రామన్‌పాడు వద్ద రైతులతో కలిసి ధర్నా నిర్వహిస్తామని, అవసరమైతే బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతులకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్ అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు ప్రాంతానికి చెందినవారమని చెప్పుకోవడం మాత్రమే కాకుండా, ఈ ప్రాంత రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని బీరం హర్షవర్ధన్ రెడ్డి సూచించారు. నీటి సమస్యపై కర్ణాటకకు వెళ్లిన మంత్రులు ఎన్ని టీఎంసీల నీటిని తీసుకువచ్చారు? ఎన్ని వేల ఎకరాల పంటలను కాపాడారు? అనే విషయాలను ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. రామన్‌పాడు గేట్ల నుంచి నీరు వెళ్తున్న నేపథ్యంలో నెట్టెంపాడు అవసరాలతో పాటు జూరాల ఆయకట్టు రైతులకు కూడా తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే సమీక్ష నిర్వహించి, నీటి పంపిణీపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని అన్నారు. రైతులకు సాగునీరు, విద్యుత్ అందించడమే తమ ప్రధాన డిమాండ్ అని, ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని బీరం హర్షవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా అధికారాన్ని అనుభవించడం సరికాదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ మండల అధ్యక్షుడు గజ్జె ఈదన్న యాదవ్, మహేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పాండురంగయ్య శెట్టి, సీనియర్ నాయకులు వడ్డేమాన్ రామకృష్ణ, స్వామి నాయుడు, మహేష్ యాదవ్, ఖాదర్ యాదవ్, సంకటి మద్దిలేటి, మాజీ సర్పంచ్ చక్రధర్ గౌడ్, బాల గౌడ్, జింకల రమేష్, మై చందర్, తగరం ఆటో కుర్మయ్య, ఆనంద్ యాదవ్, సర్పంచ్ మద్దూరి శంకర్, చక్కెర పవన్ కుమార్, దేగ శేఖర్, వివిధ గ్రామాల సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర్లకు అవకాశం కల్పిస్తాం మంత్రి సవిత.

**పెనుకొండ, సికే న్యూస్ అక్టోబర్ 19:** పెనుకొండ క్యాంపు కార్యాలయంలో గోరంట్ల మండలానికి చెందిన వడ్డెర సామాజిక వర్గ నాయకులు, కార్యకర్తలు మంత్రి సవిత ను కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గోరంట్ల మండలంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని వారు మంత్రి ని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రం లోనూ, నియోజకవర్గం లోనూ వడ్డెర సామాజిక వర్గానికి ఇప్పటికే తగిన ప్రాధాన్యత కల్పించామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పదవితో పాటు గోరంట్లలో సింగిల్ విండో అధ్యక్ష పదవిని కూడా వడ్డెర సామాజిక వర్గానికి కల్పించినట్లు పేర్కొన్నారు. అదే విధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ వడ్డెర సామాజిక వర్గానికి తప్పకుండా అవకాశం కల్పిస్తామని మంత్రి సవిత హామీ ఇచ్చారు. కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహా రావు, కూటవి నాయకులు, కార్యకర్తలు. వడ్డెర కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయ బాధ్యతలు కొణతాల, పంచకర్ల లకు.




**జనసేన ఎమ్మెల్యేలకు అదనపు బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్.**

**అనకాపల్లి, సికే న్యూస్ అక్టోబర్ 19:** నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ బాధ్యత లను మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కి అప్పగించారు. పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు కు కూడా ఈ బాధ్యతల్లో భాగస్వామ్యం కల్పించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ సమన్వయ విధులను వీరిద్దరూ జనసేన పార్టీ తరఫున నిర్వహించాలని పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఆదేశించారు. ప్రస్తుతం నర్సీపట్నం నియోజకవర్గ పి.ఓ.సి.గా ఉన్న రాజాన సూర్య చంద్ర ను ఆ బాధ్యతల నుంచి తొలగించారు. ఆ స్థానంలో కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్ లకు నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయ బాధ్యతలు తక్షణమే అమల్లోకి వస్తాయని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వెల్లడించింది.